# బజారు లాంతరు

'లత'




ఆ ఊర్లో వున్న బజారులాంతర్ని వాడుకునేవాళ్ళు ఇద్దరే వున్నారు. ఒకడు కనకయ్య రెండోది వాడి మేనగోడలు కామాక్షి ఏ సాయంత్రమైనా సరే కనకయ్య కావాలంటే ఆ లాంతరు స్తంభం క్రిందికి వెళ్ళాల్సిందే! అక్కడే వాడు చుట్టకాలుస్తో లీనమైపోయిన యోగిలా కూర్చుని ఉండేవాడు!

ఇప్పుడూ అదే ధ్యానముద్రలో ఉన్న వాడల్లా లేచి "ఒసే కామాచ్చీ" అని పిల్చేడు!

గుడిసెలోంచి తొంగిచూచి 'ఏటి మావోఁ' అంది కామాక్షి.

"ఇటు రాయే"— వొచ్చి కూర్చుంది.

"మన తలమీద ఏటుందా దోసూసు."

"లాంతరు మావోఁ; లాంతర్లోదీపం" అందాన్ని పొగిడితే నాకు అదో మాదిరిగా ఉంటాదిమావా!"....అంటో గుడిసెలోకి పారిపోయింది.

మళ్ళీ సమాధిలోకి వెళ్ళిపోయాడు కనకయ్య.

"నా గుండెల్ని దొలిచే బాధ దానికేం తెలుసు!యే దేవుడెట్టివాడో గాని—దీనికళ్ళు—చూసి బెమిసిపోని ఎదవుంటాడా! దీని

"ఐతే యిను. ఆ దీపం సాచ్చిగా చెబుతుండా యినయే....మనకరణంగోరి బుల్లోడులేడూ! అదే....పట్నంలో బో ఋ పెద్ద సదువుల్చదివొచ్చినాడే ఆయన .... ఆయనకి నీమీద మనసుపోనాదే!"

"ఇంతోటిమాటసెప్పేందుకా అంతోటి కేకలేసినావ్" పక్కున నవ్వింది కామాక్షి. అందమైన అరటిపల్లంటి మనసుపడని మొగోడెవడుమావా! అన్నట్టు

"యాకాకోళంగాదే ఎర్రిదానా?"

కాదు మావా! మరి, బాపనోళ్ళ బుల్లోడికి నేనే దొరికానా!"

"ఎవురికైనా నీ కళ్ళుసూత్తే అట్టానే అనిపిత్తాదిలేయే" ఈ మాట వినేసి కామాక్షి కాస్తా సిగ్గు కురిపించింది. చక్రాల్లాంటి కళ్ళమీద దొప్పల్లాంటి రెప్పల్ని సగం దించేసి. "నువ్వు నా

కళ్ళు మూస్తే పసిపాపేళ్ళవాడు నచ్చిపోయిన అక్కయ్యగుండెల్లో మెదులుద్ది. దానికళ్ళు అచ్చు యీ పోలికే! కామాక్షిని ఖామ్మీనపడేసి అదికాస్తా కన్ను మూసేసినాది. ఈ కామాక్షి నాకు భారం కాదుగా? దీనిపెళ్ళీ ఎట్టాఅవుద్దా అని పోతంది. వాడి సిగదరగ దేవుడు—అందమిచ్చినోడు తెలివితేటలిచ్చినోడు అదురుష్టంగూడ రాసిపెట్టగూడదా అని"

"మావా..... మూకుట్లో గంజిబోసినా పాపాటుకిలే" గుడిసెలోంచి కామాక్షి కేకలు,

గంజి తాగుతో మళ్ళీ కదిపేడు కనకయ్య.

"నిన్నొదిలి మరోడిని పెళ్ళాడేదినేదు మావా" అంది కామాక్షి.

కనకయ్య కళ్ళంట నీళ్ళు గిర్రున తిరిగేయి.

"ఓసి ఎర్రిమొగమా నేనుముసలోణ్ణే" అన్నాడు.

"వయసులో ఏవుందాదిలే మావా! నీమీద నాకు మనసైనాది" — కామాక్షి కన్నీళ్ళొత్తుకుంది

కనకయ్య గంజితాగి లేచేడు. 'నా వలెతయ్యేళ్ళ వయసులో యిలాంటి ఆడదాన్ని సూళ్ళేదు" అనుకొంటో.

మళ్ళీ లాంతరుకిందజేరి తల్లీనుడై పోయేడు. వాడి ఆలోచనలన్నీ నోట్లోంచి పెకిలేస్తున్నాయి చుట్టపొగరూపంలో! చుట్టపొగ లాంతర్ని చుట్టేసింది ........

"ఓరోజు కరణంగారి బుల్లోడు గోచిపాతంత రుమాలు గుడ్డని కళ్ళమీదెట్టుకునివొచ్చేడు. జొన్నబెంతి కంట్లోమారి నలుపుతోంది గామోసు! కళ్ళు ఒకటేమైన నీళ్ళు చిమ్ముతున్నాయి.

కామాక్షి ఆయన కళ్ళమీద నోరెట్టి జొన్నబెంతిని లాగేసింది.

ఆ బుల్లోడు జేబీలోంచి పెరపెరలాడే ఐదురూపాయలకాయితం లాగి 'ఉంచుకోవే కామాక్షి' అన్నాడు.

కామాక్షి అందుకోలేదు.

"దబ్బెందుకులే బాబయ్యా పెద్దోళ్ళ మంచితనం చాలు" అంది. ఆ మాట విని కరణంగారి బుల్లోడు పొంగేడు" "ఒరే కనకయ్యా కామాక్షి దేవతరా! లక్షలు సంపాదించే డాక్టర్లు సైతం ఫీజివ్వందే వైద్యం చెయ్యరు!" అంటో సుపోయాడు.

"అది దబ్బున్నోళ్ళకి సెలుదికే బాబూ! మీ పాతాలకాడ తికేవోళ్ళం ఎట్టామరి!" అన్నాడు తను.

అదిఎంతమందికో కళ్ళుతాగుచేసిం? అసలందుకే పుట్టిందనుకుంటాను కాకపోతే దేవుడు దానికి అందమయిన కళ్ళిచ్చాడా లేకపోతే అది దేవతెట్టాగయ్యేదు!"

కామాక్షి వొచ్చి వాడిప్రక్కనే జేరగిల్లాపడింది.

"ఒసె నీ పెళ్ళెట్టాఅవుద్దే" అన్నాడు కనకయ్య దిగులుగా!

"ఎట్టాగేటి మావా, రాజానాగే అవుద్ది నువ్వుండావుగా" కామాక్షి కనకయ్యకేసి యిదిగా చూచింది.

కనకయ్య తలదించేసుకుని "అట్టా సూడమాకే" అన్నాడు.

కామాక్షి కిలకిలా నవ్వేసి "మరెట్టా సూడమంటావ్" అంటూదగ్గిరగా జరిగింది

"నన్నాలోచించుకోనీయే" అంటో ఊరిబైట స్మశానంవేపుగా నడిచివెళ్ళేడు కనకయ్య!

వాడట్లా వెళ్ళగానే కరణంగారి బుల్లోడు రానే వొచ్చేడు. పొయ్యిమీద పిడతలో మిగిలిన గంజి మరుగుతోంది. కామాక్షికి తాగాలనిపించట్లేదు పొయ్యిలో మండుతున్న నిప్పు కణికెల్నిచూస్తో అలానే కూర్చుండిపోయింది.

ఆ వచ్చినబుల్లోడు సరాసరి ఇంట్లోకే వొచ్చేడు.

స్మశానం దాపుల్లోకి వెళ్ళాక కనకయ్యకి వాడి అక్కగుర్తుకొచ్చింది. దాని కళ్ళు గుర్తొచ్చేయి. దాన్ని బూడిదచేసిన చోటుకేసి చూచేడు! ఇప్పుడాచోట్లో ఏవో చీకిరిచెట్లన్నీ పెరిగి వాడిపోయి, ఎండిపోయి ఇష్టంవొచ్చినట్లలాపడుతున్నాయి. "దానోడు లేనప్పుడు ఏదైనా ఇంతే" అనిపించింది వాడికి " యిప్పటికిప్పుడు కామాక్షి సూస్తే బంగారవంటి సందందలోదులుతుని మునిలాడితో వసంత వాడతానంటాంది! ఎట్టా!"

వాళ్ళక్కయ్యని గుర్తుచేసుకుని

With best compliments from

**IDEAL AUTO SPARES**

Prakasam Road : : Governorpet

***VIJAYAWADA-2***

***Dealers in :***

SPARES & ACCESSORIES for

MOTOR CYCLES & SCOOTERS

"అక్కా నువ్వు వచ్చిపోయి బతికి పొయ్యావే నేను బతికి ఉన్నవద్య వచ్చిపోతన్నాను. ఇది మాయదారి లోకమేనమ్మ చెప్పు కామాక్షికళ్ళు చే నాకు ఇట్టాగే నాకు దారి సూపవే!" అంటో కళ్ళు తుడుచుకున్నాడు.

పక్క నేవున్న తుమ్మపికెల్లోంచి ఓ పిచ్చిది స్మశానంలోకి పరుగెడుతో "ఓయమ్మో నా బిడ్డ! నా బిడ్డని రచించు దేవుడో" అని ఏడవసాగింది. ఆ గొంతు కనగొంతులాగే ఆ మాటలు తన అక్కయ్య మాటలాగే వున్నాయనిపించింది.

"నా అక్కయ్యా! ఇష్టంగా నేను లోకాన్ని లెక్కచేయను" అని సమాధానపడి ఇంటికేసి నడవసాగాడు.

తొలికోడి కూసింది.

కనకయ్య ఇంటికొచ్చేసరికి కామాక్షి ముసుగుదన్ని పడుకుని వుంది.

సన్నగా మూలుగు!

"కామాచ్చీ!" పిల్చేడు కనకయ్య! కామాక్షి పలికింది.

"నేను విన్న పెళ్ళాకతావే"

ముసుగులోంచి కామాక్షి నవ్వు.

"యాలాకోలంగా దే!"

నేన్నిమ్మ పెనుకొన్లే మావా" మళ్ళీ మూలుగు. కనకయ్యకి కోపమొచ్చింది.

"ఏ మొగంలే" అంటో ముసుగు లాగేడు నవ్వేదాని కళ్ళని చూడాలని!

"సూడు బాగ సూడు మావో...." అంటూ కామాక్షి బావురుమంది.

"ఇదేంటే ఏమైంది?" కంగారు పడి పోయేడు కనకయ్య.

కరణంగారి బుల్లోడు వచ్చిండు! నువ్వు చెప్పలా అదే కూసిండు నాకోసం అప్పటి ఉయ్యాని వాదులాడన్నాడు నాకొచ్చేసం వొచ్చి ఈ చెపంచకనే వాడలిపొమ్మని తెగతిట్టి పోసినా! ఆ మైన తుకతుకలాడే గంజి పిడత నా మొగాన కొట్టిండు!" అంటో ఏడుపు లంకించుకుంది. కామాక్షి.

కనకయ్య గుండెలు జారిపోయాయి.

జానేయే, యెర్రిమొగవా, ఎందరు పాపిట్లో కళ్ళు బాగుచేసినావో! ఆ పాపానికే దేవుడు నీ కళ్ళు లాగేసిండు. అంటూ దానికళ్ళచుట్టూ వల్లని చారల్ని వొత్తసాగేడు.

పొదుపొడిచింది. కామాక్షికి మాత్రం చీకటి విడిపోలేదు. పొద్దుగూకింది. బజారులాంతర్లు వెలిగాయి: కామాక్షికి మాత్రం చీకటి విడిపోలేదు.

ఆ వూరి చివర్లోవున్న బజారులాంతర్ని వాడుకునేవాళ్ళు ఇప్పుడు ఒక్కడే వున్నాడు. చుట్టకాలుస్తో లాంతరుక్రింద కూర్చుని తల్లిదండ్రిపోయేక – వాడే – కామాక్షి మొగుడు కనకయ్య.

★

*With best compliments from :*

Telex No. 047-2 9
Telegrams : 'TRACTORS'

Phones : Office : 74060
,, 73498
Resi : 76818

# PADMAJA COMMERCIAL CORPORATION

VIJAYAWADA-10

*Proprietor :* Vallurupalli Kesavarao Chowdary

*Distributors for :*

ZETOR HINDUSTAN TRACTORS and Agricultural Implements for ANDHRA.
ROYAL ENFIELD MOTOR CYCLES & SCOOTERS for Krishna, Guntur Dts.
ALLWYNS Refrigerators for Krishna, Guntur, West Godavari and East Godavari Dts. ACCAIRE Room Air Conditioners and ACCOOLER Water Coolers and Thermocole Insulation

*With best compliments from*

# UJWALA INDUSTRIES

for High Class Wooden Furniture
and
Flush door Manufacturers

***B-5 Industrial Estate***

VISAKHAPATNAM-7

Phones; Office – Factory : 4112
Show room ; 5251